## ములుగు అదనపు కలెక్టర్ శ్రీజ బదిలీ

ములుగు, ఆగస్టు31 (నమస్తే తెలంగాణ) : ములుగు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ పీ శ్రీజను సీఎస్ శాంతికుమారి బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీజను ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆమె స్థానంలో ములుగు జిల్లా అదనపు కలెక్టర్‌గా ఇంకా ఎవరినీ నియమించలేదు.

## సబ్ కలెక్టర్ కార్యాలయానికి ముమ్మర ఏర్పాట్లు

కాటారం, ఆగస్టు 31 : కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఏర్పాటుకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. మండల కేంద్రంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ భవనంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు ఇచ్చారు. ఇటీవల వైటీసీని పరిశీలించిన ఆయన ఐదు రోజుల్లో భవనాన్ని సిద్ధం చేయాలన్నారు. దీంతో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, ఎంపీవో వీరస్వామి, అధికారులు యుద్ధ ప్రతిపాదికన పనులు చేయిస్తున్నారు. ఇప్పటికే క్లీనింగ్ పనులు పూర్తి చేసి ఫర్నిచర్‌ను తెప్పించారు. పెయింటింగ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ శరవేగంగా పనులు కొనసాగుతున్నాయి. పంచాయతీ కార్యదర్శి షగీర్ ఖాన్, ట్రైబల్ వెల్ఫేర్ డీఈ, ఏఈలు పనులు చేయిస్తున్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో సబ్ కలెక్టర్‌గా మయాంక్ సింగ్ బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

## వీధి కుక్క దాడిలో బాలుడికి గాయాలు

కాటారం, ఆగస్ట్ 31 : మండలంలోని చింతకానిలో వీధి కుక్క బీభత్సం సృష్టించింది. శనివారం గ్రామంలో ఆడుకుంటున్న జేక లోకేశ్ అనే బాలుడిని కరవడంతో గాయాలై ఆస్పత్రి పాలయ్యాడు. ఎనిమిది పశువులపై దాడి చేసింది. అధికారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా స్పందించి కుక్కల దాడుల నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

ములుగురూరల్, ఆగస్టు 31 : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ టీఎస్ దివాకర శనివారం ఒక ప్రకటనలో సూచించారు. అన్ని శాఖల అధికారులకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశామని, ఏటూరునాగారం ఐటీడీఏలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అధికారులకు విధులు కేటాయించామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఐటీడీఏ ఏటూరునాగారం కంట్రోల్ రూమ్ సెల్ నంబర్ 6309842395, 08717-293246, ములుగు కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ టోల్‌ఫ్రీ నంబర్ 1800 425 7109లను సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## పింఛన్ బ్యాంకుల్లో పడకపోవడం శోచనీయం

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 31 : జిల్లాలోని దివ్యాంగుల పింఛన్ ఆగస్టు 31న వచ్చినా బ్యాంకుల్లో పడకపోవడం శోచనీయమని దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలు పెంచుతానని చెప్పిన సీఎం రేవంత్ ఇంతవరకు పెంచకపోవడం సరికాదన్నారు. మొదటి వారంలోనే దివ్యాంగుల పింఛన్ బ్యాంకుల్లో పడేలా సీఎం చర్యలు తీసుకోవాలన్నారు.

## జెన్కో ఎస్ఈ శ్రీప్రకాశ్‌కు పదోన్నతి

గణపురం, ఆగస్టు 31 : కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో రెండో దశ విద్యుత్ ప్లాంట్ ఎస్ఈ శ్రీ ప్రకాశ్‌కు జెన్కో ప్రధాన కార్యాలయంలో డిజిటలైజేషన్ విభాగానికి సీఈగా పదోన్నతి పొందారు. ఈ మేరకు జెన్కో సీఎండీ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. అయితే ఆయన జూన్ 4 వరకు రిలీజ్ అయ్యే అవకాశం ఉందన్నారు. కాగా, కేటీపీపీ సీఈ సిద్దయ్య రెండు నెలల్లో రిటైర్డ్ కానుండగా శ్రీప్రకాష్‌ను సీఈగా నియమించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

















